## ఐసిడిఎస్ కొత్త ప్రాజెక్టుగా బత్తలపల్లి


అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లతో సిడిపిఓ

బత్తలపల్లి, మార్చి 4 ప్రభాతవార్త : ఐసిడిఎస్ ప్రాజెక్టుల విస్తరణలో భాగంగా కొత్త ప్రాజెక్టుగా బత్తలపల్లిని ఏర్పాటు చేసినట్లు నూతన సిడిపిఓ సరస్వతి తెలిపారు. శనివారం ఆమె మండలకేంద్రంలోని భారతి మండల సమాఖ్య పై భాగంలో తాత్కాలిక ప్రాజెక్టు ఆఫీసును ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆమెమాట్లాడుతూ బత్తలపల్లి ప్రాజెక్టుకింద బత్తలపల్లి,తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలు వున్నాయన్నారు. గతంలో బత్తలపల్లి, తాడిమర్రి మండలాలు ధర్మవరంప్రాజెక్టుపరిధిలోనూ, ముదిగుబ్బ కదిరివెస్ట్ ప్రాజెక్టులో వుండేవన్నారు. ఇప్పుడు వాటిని బత్తలపల్లిప్రాజెక్టును ఏర్పాటుచేసి అందులోకి మార్చినట్లుతెలిపారు. అనంతరం ఆయామండలాలలోని సెక్టార్‌లీడర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతన సిడిపిఓకు సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేంలో సూపర్‌వైజర్లు చంద్రమ్మ, శైలజ, లలితమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు లేక నిరుద్యోగులు వలసలు పోతున్నారు

- జగన్‌ను సాగనంపడానికి ఎంఎల్సీ ఎన్నికలే బీజం కావాలి

- ఎన్నికల ప్రచారంలో పరిటాల శ్రీరాం


ఓటును అడుగుతున్న పరిటాల శ్రీరాం

బత్తలపల్లి, మార్చి 4 ప్రభాత వార్త : రాష్ట్రంలో కొత్త ఉద్యోగాలు లేకపోవడంతో నిరుద్యోగులంతా ఇతర రాష్ట్రాలకు వలసలు పోయే పరిస్థితులు నెలకొన్నాయని, ఎంఎల్సీ ఎన్నికలు జగన్‌ను ఇంటికి పంపించేందుకు బీజం పడాలని నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరాం విమర్శించారు. శనివారం ఎంఎల్సీ అభ్యర్ధి రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా పార్టీ పరిశీలకులు, మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్‌తో కలసి మండలకేంద్రంలోని విజేత స్కూల్, విజ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, పశువైద్యశాల తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పరిస్థితి ఏవిధంగా వుంది, ఈ ప్రభుత్వంలో పరిస్థితి ఏవిధంగా వుందో ఆలోచించి ఓటువేయాలన్నారు. అనంతరం ఆయన టిడిపి కార్యాలయంలో నాయకులతో సమావేశమయ్యారు. నాయకులు, కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు ఎంతోమంది తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించారని, తీరా చదువులు పూర్తయ్యాక ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలస పోయే పరిస్థితులు దాపురించాయన్నారు. అందుకే ఈ ప్రభుత్వానికి బుద్దిచెప్పేలా ఎంఎల్సీ ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్ధికి ఓటువేసేలా అవగాహన కల్పించాలన్నారు.పార్టీ పరిశీలకులు మాట్లాడుతూ ఎంఎల్సీ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ చాలెంజింగ్‌గా తీసుకుని ప్రతి ఓటరును కలసి ఓటు వేసేలా పనిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, నెట్టెం రమణ, వున్నారు.

## వైసిపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

- రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి


పాఠశాలలో ఓట్లు అభ్యర్థిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

కొత్తచెరువు, మార్చి 04, ప్రభాతవార్త : ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి బలపరచి అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించి ఆశీర్వదించాలని ఆ పార్టీ రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి శనివారం ఓట్లను అభ్యర్థించారు. కొత్తచెరువు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, మండలంలోని చెన్నరాజుపల్లి, బండ్లపల్లి, తలమర్ల, శ్రీసత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల తదితర ప్రాంతాలలో పాఠశాలలు, కళాశాలల విరామసమయంలో పర్యటించి అభ్యర్థులకు ఓట్లు వేయాల్సిందిగా కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వి.రామచంద్రారెడ్డి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులు, పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట చక్రధర్ రెడ్డి, లోచర్ల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వైకాపా నాయకులు ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా నాయకులు

అమరాపురం, మార్చి 4 ప్రభాతవార్త : మండల పరిధిలో హేమావతి, బసవన్నపల్లి నిద్రగట్ట తదితర గ్రామాల్లోని సచివాలయాలు, పాఠశాలల్లో ఎంపిపి కెంకెర ఈరన్న, జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, ఆలయ కమిటి చైర్మన్ మంజునాథ్, సచివాలయ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి, ప్రసాద్ తదితరులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమె ్మల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించడానికి కృషి చేయాలని వారు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు బసవన్నపల్లి సర్పంచ్ నరసింహప్ప, ఎంపిటిసి నరసింహమూర్తి, నరసింహరాజు, కుంచీట కార్పొరేషన్ డైరెక్టర్ ఘగణ, హేమావతి సర్పంచ్ తిప్పేస్వామి, కోఆప్షన్ మెంబర్ రసూల్ బాషా, డీలర్ రంగనాథ్, మహబూబ్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. అదే విధంగా ఆసుపత్రి వద్ద కూడా ఓటర్లను అభ్యర్థించారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం కోసం ముమ్మర ప్రచారం


ఓటర్లను అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

అమరాపురం, మార్చి 4 ప్రభాతవార్త : మండలంలో తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ ఎమె ్మల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం కోసం రాష్ట్ర తెలుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంచార్జ్ ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ గణేష్, శివరుద్రప్ప, రిటైర్డ్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి మల్లికార్జున, కొంకల్లు డాక్టర్ కృష్ణమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజునాథ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, సుబ్బరాయుడు, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బసవన్నపల్లి ఉన్నతపాఠశాల సచివాలయం ఆలుదపల్లి సచివాలయం శ్రీదేవి పాఠశాల హాలుకూరు సచివాలయం ఉన్నత పాఠశాల,ఆర్‌ఎంసి పాఠశాలలో టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులైన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ ఎంపిపి రామిరెడ్డి, సీనియర్ నాయకులు కుమారస్వామి, గొల్లమారన్నపల్లి రామచంద్ర, నాగోనపల్లి మంజునాథ్, గురుసిద్దప్ప, మురళీ, నగేష్, హనుమంతరాయ, ఎంపిటిసి ఓంకారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి జయరాం, తిప్పన్న, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, మాజీ సర్పంచ్ ఈరన్న, గుజ్జారప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పావగడ అసెంబ్లీ టికెట్ మాదిగలకు కేటాయించాలి

- జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కెంచమారయ్య డిమాండ్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆమజీ అధ్యక్షులు కెంచమారయ్య

పావగడ, మార్చి 4 ప్రభాతవార్త : 2023 మే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎఇన్నకల్లో పావగడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు టికెట్ ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కెంచె మారయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పిడబ్ల్యూడి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేవంలో ఆయన మాట్లాడుతూ.. తుమకూరు జిల్లాలో కొరటగెరె, పావగడ నియోజకవర్గాల్లో దళిత వర్గానికి రాజకీయంగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారన్నారు. తుమకూరు జిల్లాలో సుమారు 5 లక్షల వరకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉన్నారన్నారు. పావగడ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు మాజీ యంపి చంద్రప్ప, కెంచెమారయ్య, కోర్టు నరసప్ప, డాక్టర్ అరుంధతిలు పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నారని వీరిలో ఎవరికైనా ఒకరికి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. దళిత సంఘటన నాయకులు కన్నమేడి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. మాదిగలను కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం చేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. డిజెఎస్ నారాయణప్ప మాట్లాడుతూ.. మాదిగలో ఐక్యత లేదని దానిని ఆసరాగా చేసుకుని రాజకీయ నాయకులు మమ్మల్ని వాడుకుంటున్నారని ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు. ఇదే సందర్భంలో కడపలకెరె హనుమంతరాయప్ప, డాక్టర్ అరుంధతి, కోర్టు నర్సప్ప తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా కెటి నాగరాజు, కృష్ణమూర్తి, శ్రీనివాస, హనుమంత రాయప్ప, మహాలింగప్ప పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


వ్యక్తి మృతి చెందిన దృశ్యం

గుత్తి, మార్చి 4 ప్రభాతవార్త : గుత్తి పట్టణ శివారు ప్రాంతంలోని టోల్‌గేటు సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నరేంద్రాచారి (25) అనే వ్యక్తి మృతి చెందాడు. తమ సమీప బంధువుల వివాహ నిమిత్తం పెళ్లికార్డులు పంచేందుకు మిత్రులతో కలిసి పామిడి నుండి తిరిగి వస్తుండగా అతను ప్రయాణిస్తున్న డీజిల్ ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ సంఘటనలో అతను మృతి చెందగా గాయపడిన మరొక వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాపు చేస్తున్నారు.

## చట్టాల పట్ల మహిళలు అవగాహన పెంపొందించుకోవాలి

- అదనపు జిల్లా జడ్జి కబర్ది


అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, మార్చి 4 ప్రభాతవార్త : మహిళల సంరక్షణ కోసం రాజ్యాంగం అమలు చేస్తున్న చట్టాల పట్ల మహిళలు అవగాహన పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని స్థానిక అదనపు జిల్లా జడ్జి కబర్ది సూచించారు. ఐసిడిఎస్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర లీగల్‌సర్వీసెస్‌అథారిటీ ఆదేశాలమేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లింగసమానత్వంకోసం ఆవిష్కరణ, సాంకేతిక అన్న అంశంపై ప్రపంచవ్యాప్తంగా మహిళల కోసం అనేక చట్టాలు వచ్చాయని వక్తలు పేర్కొన్నారు. మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఢిల్లీశ్వరి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ బాలాజీ, సాదిక్, సూపర్‌వైజర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇరువర్గాల ఘర్షణ - ఒకరు మృతి


ఘర్షణలో మృతి చెందిన జమ్మన్న

గుత్తి, మార్చి 4 ప్రభాతవార్త : పట్టణంలోని తాడిపత్రిరోడ్డులో వున్న జంగాలకాలనీలో శనివారం సాయంత్రం జరిగిన ఇరువర్గాల ఘర్షణ నడుమ ఒక వ్యక్తి మృతి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా వున్నాయి. బుడగజంగాలను ఎస్‌సిలో చేర్చాలన్న డిమాండ్ మేరకు ప్రజాభిప్రాయసేకరణ నిమిత్తం తహశీల్దార్ మహబూబ్ బాష జంగాలకాలనీకి వెళ్లారు. అక్కడి బిందెల ఫ్యాక్టరీలో జంగాల కులస్తులతో వివరాలు తెలుసుకుంటుండగా మారెన్న, సుంకయ్య వర్గాల నడుమ వివాదం చెలరేగింది. తమ పట్టు ప్రాబల్యం కోసం జరిగిన వివాదం కాస్తా ఘర్షణకు దారి తీసింది. ఇరువర్గాలు కర్రలతో దాడులు చేసుకోవడంతో తీవ్రంగా గాయపడిని జమ్మన్న (75) మృతి చెందాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన పెద్దమారెన్న, చిన్నమారెన్న, కుళ్లాయప్ప, కుళ్లాయమ్మలను స్థానిక ఆసుపత్రిలో చికిత్స అనంతరం జిల్లా కేంద్రానికి తరలించారు. సమాచారం అందుకున్న సిఐ వెంకటరామిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గుడిబండకు నూతన ఐసిడిఎస్ పథకం మంజూరు

- తొలి సిడిపిఓగా పద్మావతి


సిడిపిఓ పద్మావతి

గుడిబండ, మార్చి 4 ప్రభాతవార్త : మండల కేంద్రంగా నూతన ఐసిడిఎస్ పథకం మంజూరు అయింది. ఈ సందర్భంగా నూతన సిడిపిఓగా పద్మావతి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో కుందుర్పి మండలంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించి పదోన్నతి పొంది గుడిబండ ఐసిడిఎస్ సిడిపిఓగా నియమితులయ్యారు. ఇంత వరకు మడకశిర కేంద్రంగా ఐసిడిఎస్ పథకం ఉండేది. పాలనా సైలభ్యం కోసం నియోజకవర్గంలోని గుడిబండ, అమరాపురం మండలాలను విభజించి నూతన ఐసిడిఎస్ పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నూతన ఐసిడిఎస్ పథకం మంజూరు పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ.. నేను అంగన్‌వాడీ కార్యకర్త నుంచి సూపర్‌వైజర్ వరకు పని చేశానని, ఆ అనుభవంతో మండలంలోని మహిళలు, శిశువుల ఆరోగ్యం, విద్య కోసం వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## 24 గంటల సేవలకు అనుమతి..కానీ..

- సిబ్బంది కొరతతో ప్రారంభం కాని 24 గంటల సేవలు

అగళి, మార్చి 4 ప్రభాతవార్త : అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రౌండ్ క్లాక్ అంటే 24 గంటలూ రోగులకు వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని డాక్టర్ శివానంద మండల సర్వ సభ్య సమావేశంలో డాక్టర్ గాయత్రి తెలియజేశారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పని చేస్తుంది. మారుమూల ప్రాంతమైన సరిహద్దు మండలంలో 24 గంటల వైద్య సేవలు రోగులకు అందించాలని ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులు ఒత్తిడి చేయడంతో 24 గంటల సేవలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది కానీ సిబ్బంది కొరత కారణంగాబా సేవలను ప్రస్తుతం ప్రారంభించలేదని డాక్టర్ అంటున్నారు. సిబ్బంది కొరత తీరిన వెంటనే 24 గంటల సేవలను రోగులకు అందిస్తామని తెలిపారు. కావున సంబంధిత వైద్య శాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకుని 24 గంటల వైద్య సేవలకు గాను సిబ్బంది కొరతను సత్వరమే తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## దైవ దర్శనానికి వెళ్తూ తిరిగి రాని లోకాలకు

- రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి


రోడ్డుప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

సోమందేపల్లి, మార్చి 4 ప్రభాతవార్త : మండలంలోని వెలగమాకులపల్లి వద్దఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో భార్య, భర్తలు మృతి చెందారు. పోలీసులు అందించిన వివరాల మేరకు శనివారం ఉదయం వెలగమాకులపల్లి క్రాస్ వద్ద రోడ్డుప్రమాదం జరగగా, దంపతులు మృతి చెందినట్లు తెలిపారు. మృతులు గోరంట్ల మండలం గుమ్మగారిపల్లికి చెందిన ఎరిస్వామిచారి, వరలక్ష్మిలు. వీరు కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా శణేశ్వరుని దర్శనానికి వెళ్తూ వెలగమాకులపల్లి క్రాస్ వద్ద డివైడర్‌ను దాటుతున్న సమయంలో వెనుకనుంచి టిప్పర్ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. టిప్పర్ డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి కారణంగా పేర్కొంటున్నారు. ప్రమాదంలో టిప్పర్ కింద మృతదేహాలు చిన్నాభిన్నం కాగా, రోడ్డు మొత్తం మాంసం ముద్దలుగా మారింది. శవాలను పిఎం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మురళీ తెలిపారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ వాహనాన్ని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## ఓటరు జాబితాలో పేర్లు ఉన్నా 5లోపు స్లిప్పులు తీసుకుంటేనే..!

- ఓటారు గుర్తింపు కార్డు.. ఆధార్‌కార్డు చూపి ఓటు వేయవచ్చు కదా..!

అగళి, మార్చి 4 ప్రభాతవార్త : మండలంలో గ్రాడ్యుయేట్ ఓటర్లతోపాటు టీచర్ల ఓటరు జాబితా, ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే అర్హులైన ఓటరు జాబితాను విడుదల చేసింది. ఈ నెల 13వ తేది 8 గంటల నుంచి 4 గంటల్లోపు ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఎన్నికల కమిషన్ ఇప్పటికే తెలియజేసింది. పోలింగ్ కేంద్రం అగళి ఉన్నత పాఠశాల. ఇక్కడ విశేషం ఏమిటంటే.. గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎక్కడో బెంగుళూరు, మైసూర్ లాంటి ప్రాంతాల్లో ఉపాది కోసం ఫ్యాక్టరీల్లో పని చేస్తుంటారు. అలాంటి వారు ఈ నెల 5వ తేదిలోపు ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారు తహశీల్దారు కార్యాలయం వారు ఇచ్చే స్లిప్పులను తీసుకుంటనే ఓటు వేయడానికి అర్హులుగా గుర్తించబడుతుందని అధికారులు అంటున్నారు. ఇది దేనికి సంకేతమని జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ ప్రశ్నించారు. అర్హత సర్టిఫికెట్లను పరిశీలించిన తరువాతనే ఓటరు జాబితాలో పేర్లు వచ్చి ఉంటాయి. స్లిప్పుల నెపంతో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారికి ఇబ్బంది కలిగించకుండా ఓటరు గుర్తింపు కార్డు కానీ, ఆధార్‌కార్డు కానీ తీసుకొచ్చిన వారు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి ఉమేష్ డిమాండ్ చేశారు. స్లిప్పుల పేరుతో ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారికి న్యాయం చేయాలని వారు కోరారు. ఓటరు జాబితాలో పేర్లు ఉంటే వారు ప్రత్యక్షంగా వచ్చి ఓటరు కార్డు తెచ్చి ఓటు వేయాల్సి ఉంటుంది. ఇప్పుడు రెవెన్యూ అధికారులు ఇచ్చే స్లిప్పులో ఓటరు గుర్తింపు కార్డు కానీ, భారత ప్రభుత్వం గుర్తింపు కార్డు తెచ్చి ఓటు వేయాలని అందులో పొందు పరిచారు. ఆ విధంగా చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుందని అంటున్నారు.

## ఘనంగా ప్రగతి గ్లోబల్ జెన్ పాఠశాలల వార్షికోత్సవం


పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పెనుకొండ, మార్చి 4 ప్రభాతవార్త : ప్రగతి గ్లోబల్ జెన్ పాఠశాల 36వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ కార్తిక్ పాల్గొన్నారు. అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. తర్వాత ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాల యాజమానులు శ్రీనివాసులు, మంజువాణి ఆటల పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలచే అలరించబడ్డాయి. సాంస్కృతిక కార్యక్రమాలకు సబ్ కలెక్టర్ కార్తిక్, ఎంపిడిఓ శంకరప్ప, నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్, కమిషనర్ వంశీ కృష్ణ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వర్, కర్ణాటక బ్యాంకు మేనేజర్ దీప్తి తదితరులు కార్యక్రమాలను తిలకించి హర్షం వ్యక్తం చేశారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపు కోసం ముమ్మర ప్రచారం


ఓటర్లను అభ్యర్తిసున్న ఎంపిపి చంద్రశేఖర్, బి. నారాయణరెడ్డిలు

రొద్దం, మార్చి 4 ప్రభాతవార్త : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టీచర్స్ అభ్యర్థి రామచంద్రారెడ్డిల గెలుపు కోసం రొద్దం మండలం ఎంపిపి చంద్రశేఖర్, బి. నారాయణరెడ్డి, ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి. నారాయణరెడ్డి, కల్చరల్ జిల్లా అధ్యక్షులు జెట్టి మారుతిరెడ్డి, కన్వీనర్ బోయ తిమ్మయ్య, రాజారెడ్డి, కె.పి శ్రీనివాసులు విశ్వనాథ్‌రెడ్డి వైపీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రొద్దం మండలంలో ముమ్మరం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం రొద్దం మండలం తురకలాపట్నం ఎలిమెంటరి, జెడ్పిటి హెచ్ స్కూల్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి పట్టభద్రులైన ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, టీచర్ అభ్యర్థి రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని విన్నవించి కరపత్రాలను అందజేశారు.

## టిడిపికి మద్దతు అభ్యర్థి తరుపున విస్తృత ప్రచారం

మడకశిర టౌన్, మార్చి 4 ప్రభాతవార్త


తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేస్తున్న తేదేపా నాయకులు

తెలుగుదేశం పార్టీ మద్దతు ప్రకటించిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ తెలుగు తమ్ముళ్ల పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టారు. టిడిపి మద్దతు అభ్యర్థి తరుపున విస్తృతప్రచారం చేపట్టి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికు మద్దతుగా పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేం పార్టీ మద్దతు ప్రకటించిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ తెలుగు తమ్ముళ్లు విస్తృత ప్రచారం చేపట్టారు. ఆయన శనివారం పట్టణంలోప్రచారం చేశారు. తేదేపా నాయకులు మాట్లాడుతూ.. విద్యావంతుడైన రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కార్యదర్శి పుల్లయ్య చౌదరి, మాజీ వైస్ చైర్మన్ నాగరాజు, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, సత్యసాయి జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు రామాంజినేయులు, మాజీ కౌన్సిలర్‌లు ఫయాజ్, నాగరాజు, మార్కెట్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిభిరంపై పోలీసులు మెరుపు దాడి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ సురేష్‌బాబు

మడకశిర టౌన్, మార్చి 4 ప్రభాత వార్త : అనంతపురం రేంజ్ డిఐజి, సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, పెనుకొండ డిఎస్పీ హుస్సేన్ పీరా వారి ఆదేశాల మేరకు గుడిబండ మండల పరిధిలోని పిసి గిరి, సిసి గిరి గ్రామాలలో పేకాట ఆడుతున్న 16 మందిని అదుపులోకి తీసుకుని శనివారం సాయంత్రం సర్కిల్ కార్యాలయంలో అరెస్టు చూపినట్లు సిఐ సురేష్‌బాబు, ఎస్ఐ మునిప్రతాప్‌లు తెలిపారు. ఈ మెరుపుదాడిలో సిబ్బంది ఎఎస్ఐ చంద్రశేఖర్, రఫిక్, వెంకటేష్‌నాయక్, చంద్ర తదితరులు ఉన్నారు. సిఐ మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గ గ్రామాల్లో అసాంఘీక కార్యకలాపాలపై ప్రజలు సమాచారం ఇవ్వాలని తెలిపారు. జూదం, పేకాట, బెల్టుషాపు, మట్కా నిర్వహణ లాంటి కార్యకలాపాలు ఉండకూడదని, వాటి వల్ల కుటుంబాలు ఇబ్బంది పడుతాయని వారు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎవరైనా పోలీసులకు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## భారతీయ జనతాపార్టీ అభ్యర్థిని గెలిపించండి


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

శెట్టూరు, మార్చి 4 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల బిజెపి అభ్యర్థి రాఘవేంద్ర నగరూరుకు మద్దతుగా శనివారం శెట్టూరు మండలంలో, శెట్టూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాల, ఎమ్మార్సి భవనము, చింతర్లపల్లి గ్రామంలో, మాకొడికి గ్రామంలో పాఠశాలలో, సచివాలయాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు నంజుండ రావు మాట్లాడుతూ.. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నడూ లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం అనేక సంస్థలు, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మండల అధ్యక్షులు వెంకటరమణస్వామి, కిసాన్ మోరచ మండల అధ్యక్షులు నాగరాజు, బిజెవైఎం మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా అభ్యర్థిని గెలిపించండి : వైకాపా నాయకులు


ప్రచార నిర్వహిస్తున్న మండల నాయకులు

శెట్టూరు, మార్చి 4 ప్రభాతవార్త : మండలం, స్థానిక వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా తాము కోరుతున్నాము అని ప్రతి సచివాలయానికి వెళ్లి స్థానిక వైఎస్‌ఆర్‌సిపి నాయకులు భారీ ఎత్తున ఎమ్మెల్సీ ప్రచారాన్ని నిర్వహించినారను. ప్రతి సచివాలయానికి వెళ్లి స్థానిక వైఎస్‌ఆర్‌సిపి నాయకులు భారీఎత్తున ఎమ్మెల్సీ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి సచివాలయానికి వెళ్లి ఎమ్మెల్సీ ఓటర్లను పలకరించి వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్‌ఆర్‌సిపి మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, పెరుగు పాళ్యం సర్పంచు తీన్‌మార్ తిమ్మరాజు, సింగిల్ విండో డైరెక్టర్ గొర్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిభిరంపై పోలీసులు మెరుపు దాడి


వివరాలను తెలిజేస్తున్న పోలీసులు

గుడిబండ, మార్చి 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని పిసిగిరి, సిసిగిరి గ్రామాలలో పేకాట స్థావరంపై గుడిబండ నబ్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్ వారి సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రతాప్ మాట్లాడుతూ.. పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో డిఎస్పీ హుస్సేన్‌పీరా, సిఐ సురేష్‌బాబు ఆదేశాల మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 16 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 2,17,970 రూపాయలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. అలాగే మండలంలో ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ చంద్రశేఖర్, రఫిక్, నవీన్, వెంకటేష్ నాయక్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు అదనపు ఉపకారం ఇప్పించండి


మాజీ ఎమ్మెల్సీకి విన్నవిస్తున్న దృశ్యం

అమరాపురం, మార్చి 4 ప్రభాతవార్త : రాష్ట్రంలో 15 వేలకు పైగా ప్రైవేటు పాఠశాలలు ఉన్నట్లు ప్రస్తుతం ఇందులో మూడు లక్షల దాకా ప్రైవేటు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మంచి బోధన అందిస్తున్న ఉపాధ్యాయులు చాలి చాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని కార్యదర్శి నాగోనపల్లి మంజునాథ్ మాజీ ఎమ్మెల్సీకి గుండుమల తిప్పేస్వామి విన్నవించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బోధన సిబ్బంది ఇబ్బందులను ప్రతి పక్షంతోపాటు ప్రభుత్వం కూడా నేడు గమనించాల్సిన అవసరం ఉంది. దీనిపై భవిష్యత్తులో చొరవ తీసుకుని ప్రైవేటు పాఠశాలలో భోదన సిబ్బందికి యాజమాన్యం అందించే గౌరవ వేతనంతోపాటు ప్రభుత్వం తరుపున అదనపు వేతనం అందించే విధంగా తిరుబాటు చేయాలని విన్నవించారు.

## గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా సిపిఎం ధర్నా


సిపిఎం కార్యకర్తలు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 4 ప్రభాతవార్త : ప్రజల నెత్తిన పెనుభారం మోపేలా కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను తక్షణం తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖాళీ సిలిండర్లు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎన్‌డిఎ హయాంలో పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలు పెంచి పరోక్షంగా నిత్యావసరవస్తువుల ధరలు అమాంతం పెరిగేందుకు దోహదమైందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నిర్మల, మండల కార్యదర్శి రామకృష్ణ, మల్లికార్జున, కవిత, రేణుక, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

07ATP04_07ATP04.qxd 04-03-2023 PM 10:33 Page 1



## విద్యార్థులు క్రమశిక్షణతో చదుకోవాలి

-బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బుకొఠారి



విద్యార్థులకు అవవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 4 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బుకొఠారి పేర్కొన్నారు. పట్టణంలోని అబ్దుల్‌కలాం షాదీఖానాలో శనివారం బిసి హాస్టల్‌లోని 10వ తరగతి విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బుకొఠారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. అంతేకాకుండా 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 10వ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతోందని అందువల్ల ప్రతి ఒక్కరు సమయాన్ని వృధా చేయకుండా క్రమశిక్షణతో చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. క్రియేటర్ క్రిష్ణ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలన్న అంశంపై శిక్షణ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ టీచర్లు ఆయా సబ్జెక్టులపై శిక్షణ ఇచ్చారు. డిడి మధ్యాహ్నం విద్యార్థులకు భోజనం వడ్డించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఎబిసిడబ్ల్యుఒ రంగమ్మ, డివిజన్ పరిధిలోని బిసి హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నించే అభ్యర్థిని ఎన్నుకోండి

తాడిపత్రిఅర్బన్, మార్చి 4 ప్రభాతవార్త



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ప్రజా సమస్యలపై గళమెత్తి ప్రశ్నించే అభ్యర్థిని ఎన్నుకోవాలని 30వవార్డు కౌన్సిలర్, ఎస్‌సి సెల్ జనరల్ సెక్రటరీ కొత్తపల్లి మల్లికార్జున కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర పరిస్థితిని దృష్టిలో వుంచుకుని రాజ్యాంగానికి విరుద్ధంగా సాగుతున్న పాలనను అరికట్టాలంటే తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని ఆయుధమనే ఓటు ద్వారా గెలిపించి బావితరాలకు అండగా నిలబడాలని పట్టభద్రులైన ఓటర్లను ఆయన కోరారు. భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## ఎస్‌సి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

తాడిపత్రిఅర్బన్, మార్చి 4 ప్రభాతవార్త



సోము వీర్రాజును కలిసిన దృశ్యం

ఎస్‌సి వర్గీకరణను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజును మహాజన లేబర్ హక్కుల సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు కంబగిరిస్వామిలు కోరారు. వారు సోము వీర్రాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఎస్‌సి వర్గీవకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని వారు ఆయనను కోరారు.

## సచివాలయాన్ని సందర్శించిన ఫ్లయింగ్‌స్క్వాడ్

పుట్లూరు, మార్చి 4 ప్రభాతవార్త



సచివాలయాన్ని సందర్శిస్తున్న దృశ్యం

మండలంలోని బాలాపురం సచివాలయాన్ని శింగనమల నియోజకవర్గం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం శనివారం సందర్శించారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు తీరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం హెడ్ వరప్రసాద్, శింగనమల మండల ఇంజనీర్, ఎంపిడిఒ యోగానందరెడ్డి పాల్గొన్నారు.

## సోము వీర్రాజును కలిసిన పుట్లూరు మండల నాయకులు



సోము వీర్రాజును కలిసి బిజెపి నాయకులు

పుట్లూరు, మార్చి 4 ప్రభాతవార్త

పుట్లూరు మండల బిజెపి నాయకులు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఎంఎల్‌సి ఎన్నికల ప్రచార సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్యకర్తలకు సోము వీర్రాజు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకటికి రెండుమార్లు కలిసి ఓటును అభ్యర్థించాలని సూచించారు. బిజెపి ఎంఎల్‌సి అభ్యర్థి నగరూరు రాఘవేంద్రను గెలిపించడానికి కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా మండలంలో పలు సమస్యలపై పోరాడుతున్నారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల అధ్యక్షులు కుందూ శ్రీనివాసులరెడ్డి, ఒబిసి మోర్చా రాగేని రామాంజియాదవ్, మండల ఇన్‌చార్జ్ వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామినాయుడు, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు అనంత శివారెడ్డి, రమేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, కుపేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాదించవచ్చు



సమావేశంలో మాట్లడుతున్న వ్యవసాయశాఖ అధికారులు

బుక్కరాయసముద్రం మార్చి4 ప్రభాతవార్త

వ్యవసాయంలో తక్కువ పెట్టుబడులతో అదిక దిగుబడులు సాదించవచ్చునని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా వ్యవసాయాదికారి మద్దిలేటి అన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దయ్యాలకుంటపల్లి గ్రామంలో పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించారు.గ్రామంలో గత 14 వారాములుగా నిర్వహించిన క్లస్టర్ స్థాయి పొలంబడి పంటకోత ప్రయోగాలు చేయగా పొలంబడి పద్దతిలో చేసిన ప్లాట్‌లో ఎకరమునకు 9 కింటాల్ దిగుబడి రాగ రైతు పద్దతిలో చేసిన పొలంబడిలో 8 క్వింటాల్ మాత్రమే దిగుబడి వచ్చిందన్నారు. అనంతరం రైతు సత్యనారాయణరెడ్డిని అభినందించారు.ఏడిఏ అనంతపురం వెంకటరాముడు మాట్లడుతు 14 వారాలుగా జిల్లా వ్యవసాయాదికారులు చంద్రనాయక్ ఆద్వర్యంలో పొలంబడి దిగ్విజయంగ జరిగిందని.రైతులందరు వచ్చి ఖరీఫ్ సీజల్లో పొలంబడి పద్దతులు ఆచరించి అదిక దిగుబడులు సాదించాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లావనరుల కేంద్రం ఏడిఏ శైలజ,ఎరువాక శాస్త్రవేత్త కిషోరు,వ్యవసాయాదికారులు శంకర్‌లాల్,ప్రవీణ్,రుమానాభేగం, శ్రీనివాసులు, మండల వ్యవసాయాదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,ఎంపిటిసి శివారెడ్డి, ఆర్‌బికె ఇన్‌చార్జులు,గ్రామరైతులు తదితిరులు పాల్గొన్నారు.

## పెన్నా సిమెంట్ కర్మాగారంలో జాతీయ భద్రతా వారోత్సవాలు

తాడిపత్రిరూరల్, మార్చి 4 ప్రభాతవార్త



భద్రతా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పివి క్రిష్ణయ్యయాదవ్

మండలంలోని తలారిచెరువు గ్రామ సమీపంలోని పెన్నా సిమెంట్స్‌లో శనివారం 52వ భద్రతా వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా చీఫ్ జనరల్ మేనేజర్ పివి క్రిష్ణయ్యయాదవ్ భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యోగులు, కార్మికులతో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా వుండాలని, ప్రమాద రహిత కర్మాగారంగా కొనసాగించడానికి భద్రతా ప్రమాణాలను బలోపేతం చేయాలన్నారు. అదేవిధంగా 52వ జాతీయ భద్రతా వారోత్సవాల నినాదం మన లక్ష్యం శూన్య హాని అని తెలిపారు. అదేవిధంగా భద్రత నినాదాలతో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఇందులో భాగంగా భద్రతా నియమాలపై విద్యార్థులకు, ఉద్యోగులకు, కార్మికులకు వ్యాసరచన, చిత్రలేఖనం, భద్రతా నినాదాలపై పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ పివి క్రిష్ణయ్యయాదవ్, కంపెనీ ఉన్నత ఉద్యోగులు, పరిశ్రమ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి

-దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

యల్లనూరు, మార్చి 4 ప్రభాతవార్త



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాలరెడ్డిని గెలిపించడం ద్వారా పశ్చిమరాయలసీమ పట్టభద్రులు రాబోయే చంద్రబాబు పాలనకు తొలి స్వాగతం పలకాలని చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొండాపురం గ్రామంలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో పారదర్శకత పూర్తిగా లోపించిందన్నారు. గాడితప్పిన వ్యవస్థలను చక్కదిద్దే శక్తి ఒక చంద్రబాబుకే వుందన్నారు. కావునా తెలుగుదేశంపార్టీని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలం నరసానాయుడు, జిల్లా రైతు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌నాయుడు, టిడిపి నాయకులు దొడ్లో రామాంజినేయులు, రామకృష్ణారెడ్డి, సంజీవరాయుడు, దొడ్లో హనుమయ , వేణు పాల్గొన్నారు.

## వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి

యాడికి, మార్చి 4 ప్రభాతవార్త



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని కమలపాడు, చింతలాయపల్లి గ్రామాల్లో శనివారం వైకాపా పార్టీ బలపరిచిన పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జసిఎస్ మండల కన్వీనర్ శివప్రసాద్, వైస్ ఎంపిపి చెన్నప్ప, రామిరెడ్డి, హరీష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సరస్వతిపూజ

యాడికి, మార్చి 4 ప్రభాతవార్త



సరస్వతిపూజలో పాల్గొన్న విద్యార్థులు

మండలంలోని నగరూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులు సరస్వతి పూజను ఘనంగా నిర్వహించారు. అర్చకులు, విద్యార్థులు శ్రీసరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన విందు భోజనంలో విద్యార్థులతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి కొన్ని మెళకువలు, సూచనలు, సలహాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మార్కస్, ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్‌యాదవ్, సర్పంచు రుక్మానందరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ శంకర్‌రెడ్డి, కేశవనాయుడు, కొలంబస్ రమణ, పద్మనాభం, సావిత్రి, శారదా, మాబుసాబ్ పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

యాడికి, మార్చి 4 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు ఎస్‌సి కాలనీలో శుక్రవారం రాత్రి జైభీమ్ యూత్ కమిటీ సభ్యులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, ఎస్‌సి కాలనీవాసులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్‌సి కమీషనర్ సభ్యులు కట్టెపోగు బసవరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి, ఎంఆర్‌పిఎస్ నాయకులు మహేష్ పెద్దరాజు, కిషోర్, రాముడు, కుళ్లాయప్ప, నరసింహులు, పుల్లయ్య, సూర్యుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న పావని

యాడికి, మార్చి 4 ప్రభాతవార్త

యాడికి గ్రామానికి చెందిన పావని (32) అనే వివాహిత శనివారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పావనికి నాగేష్ అనే వ్యక్తితో 13 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు వున్నారు. భర్తకి వెన్నెముక ఆపరేషన్ కావడంతో రెండు నెలల నుండి పనిచేయడం లేదని తనకు ఆరోగ్య సమస్యలు రావడంతో జీవితంపై విరక్తిచెంది శనివారం ఉదయం ఇంటి మేడమీద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని పావని తల్లి సావిత్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## వధూవరులకు తాళిబొట్టు, మెట్టెలు అందచేత

యాడికి, మార్చి 4 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో తేజ ఉమెన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్ డవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి, పరిమి విక్రం చేతుల మీదుగా శనివారం నూతన వధూవరులకు తాళిబొట్టు, కాలిమెట్టెలు, వస్త్రాలు అందచేశారు. పచ్చారుమేకలపల్లి గ్రామానికి చెందిన వధువు స్రవంతి, వరుడు రాజకుళ్లాయప్పలకు వాటిని అందచేశారు.



తాళిబొట్టు, మెట్టెలు, వస్త్రాలు అందచేస్తున్న దృశ్యం

## బీజేపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా బీజేపి జాతీయ కార్యదర్శి ఎన్నికల ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న గుడిసె దేవానంద్

కదిరి, మార్చి 4, ప్రభాతవార్త:

కదిరి పట్టణంలో బీజేపి పార్టీ కార్యదర్శి మరియు రాష్ట్ర కోఇన్‌చార్జ్ సునీల్ దియోధర్ రాయలసీమ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నగనూరు రాఘవేంద్రకు మద్దతుగా పట్టణంలోని 8 ప్రైవేటు కాలేజీల్లో, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో ఇంటలెక్చువల్స్‌ను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్స్‌ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటలెక్చువల్స్ సమావేశంలో సునీల్ దియోధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు రాక్షస పాలన కొనసాగుతోందని, ఈ రాష్ట్రంలో కుటుంబ పాలన పోవాలంటే,వైసిపి పార్టీ పోవాలంటే, టిడిపి పోవాలంటే, అవినీతి ప్రభుత్వం పోవాలంటే, నీతి నిజాయితీ గల పార్టీ భారతీయ జనతాపార్టీ శాసన మండలిలో గలమెత్తి మాట్లాడాలంటే ఒక్క బిజెపి పార్టీకే సాధ్యమన్నారు. కనుక మన బీజేపి పార్టీ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నగనూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలికి పంపించాలన్నారు. అనంతరం ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, బీజేపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి, యంఎస్ పార్థసారథి, ఉత్తమ్‌రెడ్డి, పిడి పార్థసారథి, అశోక్, శ్రీనివాసులు, తలుపుల గంగాధర్, గుడిసె సాయి దేవానంద్ పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో లైన్‌మెన్ సేవలు వెలకట్టలేనివి

- ఎడి షాజహాన్, ఏఈ చెన్నకృష్ణలు

కదిరి టౌన్, మార్చి 4 ప్రభాతవార్త



లైన్‌మెన్‌ను సన్మానిస్తున్న విద్యుత్‌శాఖ ఇంజినీర్లు

విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌లు, లైన్ ఇన్స్‌పెక్టర్ల సేవలు వెలకట్టలేనివని కదిరి సదరన్ ఏడి షాజహాన్, ఏఈ చెన్నకృష్ణ, శ్రీనివాస్ నాయక్‌లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో అంతర్జాతీయ లైన్‌మెన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజలకు వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా చీకటి నుంచి వెలుగును నింపడానికి లైన్‌మెన్‌లు చేస్తున్న కృషి ప్రమాదమైందన్నారు. అనంతరం ఉత్తమ లైన్‌మెలైన ఖలీల్, దేవేంద్ర అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అతావుల్లాకు సన్మానించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్‌లు జనార్ధన, లాభన్‌లు పాల్గొన్నారు.

ఒకటిన్నర సంవత్సరంలో చేయలేని

## అభివృద్ధి పనులు ఇప్పుడెలా చేస్తారు

కదిరి టౌన్, మార్చి 4 ప్రభాతవార్త



మాట్లాడుతున్న బండ్లపల్లి మధన్ మోహన్‌రెడ్డి

ప్రస్తుతం పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కృష్ణ, గుంటూరు జిల్లాకు చెందిన ఒకటిన్నర ఏడాదిలో చేయలేని అభివృద్ధి సేవలు ఇప్పుడు ఎలా చేస్తారో సవివరంగా వివరించాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బండ్లపల్లి మధన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ ఇప్పుడు పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వైభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తారో సవివరంగా వివరించాలన్నారు. ప్రస్తుతం తనకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే అన్ని గురుకుల పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలో పని చేస్తున్న అధ్యాపక ఉపాధ్యాయులకు మినిమం జీత భత్యాలను వర్తింప చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను సకాలంలో వచ్చేందుకు కృషి చేయడమే కాకుండా, కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలు పెంచేందుకు కృషి చేస్తాన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ అనుమతులు ఎన్‌ఓసిలను ఇప్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

తనకల్లు, మార్చి 4, ప్రభాతవార్త:



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ కందికుంటవెంకటప్రసాద్ సూచనల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం తనకల్లులోని బ్యాంక్ వీధి, ఇందిరానగర్, రైల్వేస్టేషన్ రోడ్డు, కుమ్మరవీధి, చాకలివీధి, తారకరామనగర్ నందు నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమి రెడ్డి గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన పెందుర్తి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బండారు మనోహర్‌నాయుడు, మండల కన్వీనర్ తొట్లి రెడ్డిశేఖర్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, కావాడి ప్రవీణ్‌కుమార్, మహబూబ్‌బాషా, రమణయ్య, సరోజమ్మ, వార్డ్ మెంబర్ దాము, ముధుకర్‌నాయుడు, గిరిధర్‌నాయుడు, కరే సత్యం, శంకరనాయుడు, రమణ, ప్రశాంత్‌నాయుడు, ఓబులేసు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ రైతు ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన సిద్దవిదీష్

తనకల్లు, మార్చి 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దండువారిపల్లి గ్రామానికి చెందిన సిద్దవిదీష్ నాయుడు(23) తండ్రి గోవిందు నాయుడు పంటలకు పెట్టిన పెట్టుబడి చేతికి అందకపోవడంతో పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు చేసుకున్నట్లు సమీప బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విఛారణ చేపట్టడంతో సిద్ద విదీష్‌అనే యువ రైతు 5 ఎకరాలలో టమోటా, వంకాయ పంటలు వేయగా నష్టం వచ్చింది అని, ఇప్పుడు కర్బూజా కాయ పంట వేయగా ధర లేక పోవడంతో మరియు తన తండ్రికి నిన్న సంవత్సరం ట్రాక్టర్ యాక్సిడెంట్ అయి బెంగుళూరులో చికిత్సకు కూడా అప్పులు చేశాడని, మొత్తం రూ. 8లక్షల అప్పులు తీర్చలేక ఈ నెల 2వ తేదిన మధ్యాహ్నం 1 గంటలకు తన సొంత పొలంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడటంతో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోనిపోగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 11 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. రైతు కుటుంభీకులు పోలీసులుకు ఇచ్చిన సమాచారం మేరకు రూ.8లక్షలు రూపాయలు అప్పు తీర్చలేక చనిపోయాడాని ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసినట్లు ఎస్సై రాంభూపాల్‌యాదవ్ తెలిపారు.

## మండలంలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

పుట్లూరు, మార్చి 4 ప్రభాతవార్త

మండలంలో టిడిపి నాయకులు ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శింగనమల ఎంఎల్‌సి ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, నాయకులు నందర్శన్‌నాయుడు, రామాంజి, శ్రీనివాసులు నాయుడు, రామతీర్థమయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## సామాన్యులకు గుదిబండగా మారిన వంటగ్యాస్



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

ముదిగుబ్బ, మార్చి 4 ప్రభాతవార్త

కేంద్రం అనాలోచిత నిర్ణయాలతో సామాన్యప్రజల నడ్డి విరుస్తోందని స్థానిక సిపిఐ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని శనివారం తహశీల్దార్ సిపిఐ నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ దేశంలో పేదరికం పెరిగేందుకు కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలే కారణమన్నారు. నిత్యావసరవస్తువులైన పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటిపై నిత్యం ధరలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మినారాయణ, తిప్పయ్య, డాక్టర్ బాబు, అంజినాయక్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

నల్లమాడ మార్చి 04 ప్రభాతవార్త



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

పశ్చిమరాయలసీమ పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకుడు రామరాజు కోరారు. శనివారం మండలంలోని రెడ్డిపల్లి పాఠశాల, గ్రామంలో ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో మండల కన్వీనర్ మైలేశంకర, మాజీ ఎంపిపి బ్రహ్మానందరెడ్డి, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, శ్రీరాములు, పద్మనాభరెడ్డి, ప్రభాకర, కులశేఖర్ నాయుడు, హరి, శంకర తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

ఓబుళదేవరచెరువు, మార్చి 4, ప్రభాతవార్త

ప్రతి ఓటుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని తహశీల్దార్ శ్రీధర్ పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం తహశీల్దార్ బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 53 శాతం ఓటర్లు మాత్రమే ఆధార్ లింకే చేశారన్నారు. ప్రతి ఒక్క ఓటరును చైతన్య పరచి ఆధార్ అనుసంధానం చేయించాలని బిఎల్‌ఓలను ఆదేశించారు. మార్చి 10వ తేదీలోగా 47 శాతం లింకింగ్ ప్రక్రియను పూర్తిచేయలాన్నారు. ఆధార్ అనుసంధానం కాని ఓట్లు తొలగిపోతాయాని ఓటర్లు బిఎల్‌ఓలకు సహకరించి అనుసంధానం చేయించుకోవాలని తహశీల్దార్ పిలుపు నిచ్చారు. సమావేశంలో విఆర్‌ఓ, విఆర్‌ఏ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నెమలిని ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన ఎస్‌ఐ

అమడగూరు, మార్చి 4 ప్రభాతవార్త



ఫారెస్ట్ అధికారికి నెమలి అప్పగిస్తున్న ఎస్‌ఐ

మండలంలోని జెకెపల్లి పంచాయతీ కందుకూరుపల్లి గ్రామానికి చెందిన ఆదినారాయణ, లక్ష్మీపతి అనే రైతులు తమ వ్యవసాయ బోరు వద్ద శుక్రవారం రాత్రి నెమలి కనబడడంతో వారు దానిని పట్టుకుని శనివారం ఉదయం ఎస్‌ఐ వెంకటనారాయణకు అందచేశారు. అనంతరం ఎస్‌ఐ ఫారెస్ట్ అధికారి హరిప్రసాద్‌కు సమాచారం అందచేశారు. దీంతో ఆయన పోలీసుస్టేషన్‌కు చేరుకుని నెమలిని స్వాధీనం చేసుకుని తుమ్మల గ్రామ పరిధిలో వున్న రిజర్వు ఫారెస్ట్‌లో వదిలిపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సూరిరెడ్డి, పోలీసు సిబ్బంది భాస్కర్, విజయ్, మహిళా పోలీసులు భవాని, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రాలు పరిశీలన

నంబులపూలకుంట, మార్చి 4, ప్రభాతవార్త



ఆరోగ్య ఉపకేంద్రాలు పరిశీలిస్తున్న దృశ్యం

ఎన్‌పికుంట పిహెచ్‌సి పరిధిలోని పెడబల్లి ఉపకేంద్రంలో శనివారం ఆరోగ్య విస్తరణ అధికారులు లక్ష్మీనారాయణ, రాఘవేంద్రల ఆద్వర్యంలో రికార్డులు, రిపోర్టులను పరిశీలించడం జరిగింది. అందులో భాగంగానే చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సక్రమంగా వేస్తున్నది, లేనిది చూడటం, కొత్త మిద్దె గ్రామంలో జాతీయ వ్యాధి నిరోధక టీకాల ఔట్‌రీచ్ కార్యక్రమం తీరు తెన్నలను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది లక్ష్మీదేవి, నాగప్రభ, ఆశా కార్యకర్తలు ఇందిరమ్మ, శ్రావణీలు పాల్గొన్నారు.

## ఏపి బీజేపి ఇన్‌చార్జ్‌ను కలిసిన బాబ్‌జాన్

నంబులపూలకుంట, మార్చి 4, ప్రభాతవార్త:



ఏపి బీజేపి ఇన్‌చార్జ్‌తో కలిసిన బాబ్‌జాన్

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నగరూరు రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ఇన్‌చార్జ్ సునీల్ దియోధర్‌తో ఆద్వర్యంలో కదిరి పట్టణంలోని కళాశాలలో ఉపాధ్యాయులకు ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపి మైనార్టీ మోర్చ జిల్లా జనరల్ సెక్రటరీ బాబ్‌జాన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ఇన్‌చార్జ్ సునీల్ దియోధర్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## గౌకనపల్లిలో పొలంబడి కార్యక్రమం

నంబులపూలకుంట, మార్చి 4, ప్రభాతవార్త:



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

మండల పరిధిలోని గౌకనపల్లి గ్రామంలో శనివారం వేరుశనగ పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి రైతులతో మాట్లాడుతూ వేరుశనగపంటలో సమగ్ర యాజమాన్య పద్దతులు అయినటువంటి ఎరువుల యాజమాన్యం, పురుగుమందుల వాడకం, నీటి యాజమాన్యం, వ్యవసాయ యాంత్రీకరణ, కలుపు యాజమాన్యం మొదలగు పద్దతుల గురించి వివరించడం జరిగింది. అలాగే పొలండి క్షేత్రంలో ఏర్పాటుచేసిన వివిధ పరికరాలు మరియు ఆచరించవలసిన పద్దతులపై డెమో రూపంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

